ప్రజాజ్యోతి
# కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
మంగళవారం 2 జూన్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేయడం లేదు





## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి..
# సంరక్షించాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పర్యావరణ ఉత్సవాలు**
**కింద మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ, జిల్లా అధికారులు, యువత**

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ – 01(ప్రజాజ్యోతి) వాతావరణ సమతుల్యత.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని.. వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూన్ 1 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు పర్యావరణ ఉత్సవాలలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమీపంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్ సత్యనారాయణ, జిల్లా అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ, జిల్లా అధికారులు, యువత, విద్యార్థులు మామిడి మొక్కలు నాటి నీటిని

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**...ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని**
**ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 01 ప్రజా జ్యోతి; అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు .సోమవా రం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి



# లాటరీ పద్ధతిలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు సీట్ల కేటాయింపు

**– జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి**

## మోస్ట్ వాంటెడ్ ధూమ్ ఖాలీద్‌కు పోలీసుల చెక్

**– చనిపోయాడనుకున్న క్రిమినల్ లైవ్‌లో అరెస్ట్**
**– రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి ఆపరేషన్ సక్సెస్**

కరీంనగర్ క్రైం,జూన్ 01,ప్రజాజ్యోతి: దాదాపు పదేళ్లుగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగుతున్న కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ మహ్మద్ అబ్దుల్ వాజిద్ అలియాస్ ఖాలీద్ అలియాస్ ధూమ్ ఖాలీద్‌ను కరీంనగర్ రూరల్



# పట్టుదల, క్రమశిక్షణతోనే అద్భుత విజయాలు సాధ్యం

## : ఐఏఎస్ నరహరి
## ;విద్యార్థుల కెరీర్, మార్గదర్శకత్వం కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ప్రారంభం



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 1 ప్రజా జ్యోతి;** "నిరంతర కృషి, క్రమశిక్షణ, లక్ష్యసాధన పట్ల అంకితభావం ఉంటే జీవితంలో ఏ రంగంలోనైనా అత్యున్నత విజయాలు సాధించవచ్చు" అని ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి పేర్కొన్నారు. విద్యార్థుల విద్యా ప్రగతి, ఉన్నత విద్యా అవకాశాలు, కెరీర్ ప్రణాళికలపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో ఆయన ఇటీవల పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో ప్రత్యేకంగా హైదరాబాద్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాల ు, ఉన్నత విద్యా అవకాశాలు, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎదురవుతున్న సవాళ్లపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో భాగంగా ప్రతి విద్యార్థితో వ్యక్తిగతంగా మాట్లాడిన నరహరి, వారి ఆసక్తులు, అభిరుచులు, కెరీర్ లక్ష్యాలను తెలుసుకుని, వాటికి అనుగుణంగా ఎంచుకోవాల్సిన కోర్సులు, ఉన్నత విద్యా అవకాశాలు, ఉద్యోగ రంగంలో స్థిరపడేందుకు అనుసరించాల్సిన మార్గాలపై విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు కూడా ఆయన పలు కీలక సూచనలు చేశారు. పిల్లలపై అనవసరమైన మార్కుల ఒత్తిడి తీసుకురాకుండా, వారి సహజ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, వారి ఆసక్తులకు అనుగుణంగా కెరీర్ ఎంపికలకు సహకరించాలని సూచించారు. విద్యార్థులకు కెరీర్ సంబంధిత సందేహాల నివృత్తి, నిరంతర మార్గదర్శకత్వం, ఉన్నత విద్యా ప్రణాళికలు మరియు సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షలపై నిపుణుల సలహాలు అందించేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్ 7095915728ను ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఈ సేవ ద్వారా విద్యార్థులు నేరుగా సంప్రదించి విద్యా, ఉద్యోగ, పోటీ పరీక్షల అంశాల్లో అవసరమైన మార్గనిర్దేశం పొందవచ్చని తెలిపారు. సమావేశం అనంతరం నరహరి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎదుర్కొం టున్న అవకాశాల కొరత, సరైన కెరీర్ అవగాహన లోపం, ఆర్థిక పరమైన సవాళ్లు వంటి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. యువతకు సరైన సమయంలో సరైన మార్గదర్శకత్వం అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న నరహరి, విద్యార్థుల విజయమే భావి సమాజ అభివృద్ధికి బలమైన పునాది అవుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు మాట్లాడుతూ, ఈ సమావేశం తమలో కొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపిందని, భవిష్యత్ విద్యా, కెరీర్ లక్ష్యాలపై స్పష్టమైన అవగాహన కల్పించిందని ఆనందం వ్యక్తం చేశారు.

# పాలితంలో బోనాల ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 1 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి మండలంలోని పాలితం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాలు, బోనాల ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు కార్తీక్ సింగ్, బొల్లం వెంకటేష్, అట్లా సతీష్, రాజేశం, బాపు, బాలు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి



## ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
## ...ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 01 ప్రజా జ్యోతి;** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు .సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరితో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు .మంథని మండలం నాగారం గ్రామానికి చెందిన జి. లక్ష్మీ తాను నాగారం లో కిరాయికి వింటూ కూలి పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నానని, తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం అప్పన్న పేట గ్రామానికి చెందిన పద్మ ప్రస్తుతం తనకు రేషన్ దుకాణం ద్వారా సాధారణ కోట మాత్రమే లభిస్తుందని ఒంటరి మహిళలకు ప్రభుత్వం నిబంధనలు ప్రకారం నెలకు 35 కిలోల బియ్యం కార్డు కింద మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ పెద్దపల్లి కు రాస్తూ విచారణ జరిపి అంత్యోదయ కార్డు అర్హత మేరకు మంజూరు చేయాలని అన్నారు.సుల్తానాబాద్ మండలం నారాయణరావు పల్లె గ్రామానికి చెందిన గంధం రాములు గ్రామంలోని హౌస్ నెంబర్ 5-54, లో నివాస గృహంలో ఎటువంటి నోటీసు ఇవ్వకుండా ప్రహరీ గోడను అక్రమంగా కూల్చేసారని దీనివల్ల 3,50,000 నష్టం జరిగిందని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా

# బీసీ ఉద్యమ నేత పర్శ హన్మాండ్లు జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమం లో పండ్లు పంపిణీ




**గంభీరావుపేట జూన్ 1 (ప్రజా జ్యోతి);** బీసీ ఉద్యమ నేత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పర్శ హన్మాండ్లు 50 వ జన్మదినోత్సవ వేడుకలను బీసీ సంఘం నాయకులు సోమవారం రోజున గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు, స్థానిక మా అనాథ వృద్ధాశ్రమంలో హన్మాండ్లు జన్మదినం పురస్కరించుకుని వృద్ధులకు పండ్లు,బ్రేడ్ పాకెట్స్ పంపిణీ చేశారు , ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు ఎలుక రాజు,పెరిమెల్లి రమేష్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం,జిల్లా ఉద్యమం లో పాత్ర కీలకమన్నారు,బీసీ ల చైతన్యానికి,అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న , బీసీ ల హక్కుల సాధన కోసం రెండు సార్లు జైలు కెళ్లారన్నారు.దళితుల పక్షాన పోరాటం చేస్తున్న క్రమం లో అనేక అవమానాలను భరిస్తూ వారికి అండగా నిలిచిన గొప్ప వ్యక్తి పర్శ హన్మాండ్లు అన్నారు,సిరిసిల్ల జిల్లా కు బీసీ స్టడీ సర్కిల్,బీసీ గురుకులాలు మంజూరు చేయించిన చరిత్ర పర్శ హన్మాండ్లు కే సొంతం అన్నారు,,తన జీవితాన్ని బీసీ లకే అంకితం చేసిన పర్శ హన్మాండ్లు కు యావత్తు బీసీ సమాజం రుణపడి ఉంటుందనిఅన్నారు,భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకోవా లని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతిలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు సీట్ల కేటాయింపు

**- జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి**



పెద్దపల్లి, ప్రతినిధి జూన్- 01 ప్రజా జ్యోతి:2026-27 విద్యా సంవత్సరానికి హైదరాబాద్ లోని బేగంపేట, రామంతా పూర్ పబ్లిక్ స్కూల్లలో 1వ తరగతి(ఇంగ్లీష్ మీడియం)లో సీట్ల కేటాయింపు లాటరీ పద్ధతిలో పూర్తి చేశామని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (బేగంపేట) నందు ప్రవేశాల కొరకు లాటరీ పద్ధతిన ఎంపిక ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి మాట్లాడుతూ, జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు మొత్తము (2) సీట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న వారి నుంచి దరఖాస్తులను స్వీకరించామని, కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, తల్లిదండ్రుల సమక్షంలో లాటరీ పద్ధతిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశాల కోసం విద్యార్థులను ఎంపిక చేసామని అన్నారు. ఒకటవ తరగతిలో రాంపల్లి గ్రామానికి చెందిన కారాసి ఆత్ర, గోదావరిఖని కు చెందిన జంజర్ల సుహాసిని లను లక్కీ డ్రాప్ ద్వారా ఎంపిక చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అధికారి ఎం రవీందర్, విద్యాశాఖ అధికారి జి.శారద, అదనపు షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శ్రావణ్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### నూతన ఎస్సై జ్యోతి మేడంను మర్యాదపూర్వకంగా కలిసిన అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యులు




ముస్తాబాద్, జూన్ 1 ( ప్రజా జ్యోతి ): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామానికి చెందిన అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యులు సోమవారంరోజు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై జి. జ్యోతి మేడం ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి ఆమెకు స్వాగతం పలికారు. సమాజ సేవ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో పోలీసు శాఖతో కలిసి పనిచేస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సహకరి స్తామని తెలిపారు.ఎస్సై జ్యోతి మేడం ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, సమాజ అభివృద్ధికి ఇలాంటి సంస్థలు చేస్తున్న కృషి ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేయడం లేదు

- కేటీఆర్ రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- గొల్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ సహా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్



**వేములవాడ,జూన్,1:ప్రజాజ్యోతి**వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేయడం లేదనీ కావాలని కేటీఆర్ హరీష్ రావు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారుసోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం గొల్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ బండ గణేష్ పలువురు తో కలిసి వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకిఆహ్వానించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ పాలనకు ఆకర్షితులై ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అందిస్తున్న సేవలకు ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తర్వాత జరిగిన సర్పంచ్ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు, ఎంపీ ఎన్నికలు సహా పలు ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఆశీర్వాదాలు అందించారని ఆయన అన్నారు. గత ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలను అందిస్తోందని చెప్పారు.రాష్ట్రానికి ప్రతి ఏడాది వేల కోట్ల రూపాయల వడ్డీ భారం ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఏ ప్రాజెక్టులోనూ నాణ్యత లోపించలేదని, అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నాణ్యతపై అనేక విమర్శలు వచ్చాయని పేర్కొన్నారు. ఆది వారి హయాంలో నే కూలిపోయి కుళేశ్వరం అయ్యిందన్నారువ్యవసాయనికి మూడు గంటల విద్యుత్ సరిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు..వ్యవసాయనికి మూడు గంటల విద్యుత్ చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడూ చెప్పలేదని స్పష్టం చేశారు. ఉద్దేశపూర్వకంగానే కేటీఆర్ తప్పుడు వ్యాఖ్యలు చేస్తూ రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.24 గంటల ఉచిత విద్యుత్ అందించడం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనతగా కేటీఆర్ చెప్పుకోవడం సరికాదని, రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి హయాంలోనే ఉచిత విద్యుత్ పథకం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రారంభించిన ఉచిత విద్యుత్ పథకాన్నే కేసీఆర్ ప్రభుత్వం కొనసాగించిందని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో వ్యవసాయానికి 12 గంటలకు మించి విద్యుత్ అందిన సందర్భాలు లేవని స్పష్టం చేశారు.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి అంతరాయాలు లేకుండా రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తోందని తెలిపారు.ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్రంలో ఏ ఒక్క సబ్‌స్టేషన్ వద్ద కూడా రైతులు విద్యుత్ సమస్యలపై ధర్నాలు చేసిన ఘటనలు కనిపించలేదని అన్నారు. ఉచిత విద్యుత్‌ను కొనసాగిస్తామని, వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేయబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు స్పష్టంగా ప్రకటించారని చెప్పారు.మోటార్లకు మీటర్లు పెడితే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోమని సీఎం సవాల్ విసిరారని, అయితే ఒకవేళ మీటర్లు పెట్టకపోతే బీఆర్ఎస్ రాజకీయాల నుంచి తప్పుకుంటుందా అనే ప్రశ్నకు కేటీఆర్ సమాధానం చెప్పడం లేదని విమర్శించారు.రైతు డిస్కం ఏర్పాటు అంశంపై కూడా కేటీఆర్ ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు..పదేళ్లపాటు రాష్ట్రాన్ని దెబ్బతీసిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు..రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని విప్ స్పష్టం చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో పలువురు ముఖ్యమంత్రులు చేయని స్థాయిలో అప్పులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో చేశారని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారని, బీఆర్ఎస్, బీజేపీ పరిమిత స్థాయిలోనే నిలిచాయని అన్నారుపేద ప్రజల చిరకాల స్వప్నమైన సొంతింటిని నెరవేర్చేందుకు ఇళ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని, రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

## నగరపాలక సంస్థలో 'ప్రజావాణి

**- అర్జీలను స్వీకరించిన కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**



**కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 1(ప్రజా జ్యోతి ):-** కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలోని కళాభారతి లో సోమవారం రోజు ప్రజల సమస్యల పరిష్కార వేదిక 'ప్రజావాణి' కార్యక్రమం జరిగింది. నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ వివిధ డివిజన్ల నుండి వచ్చిన ప్రజల నుండి వినతి పత్రాలను, దరఖాస్తు లను స్వీకరించారు. వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం 16 దరఖాస్తులలో ఇంజనీరింగ్ 2,టౌన్ ప్లానింగ్ 5, రెవెన్యూ 6, పెన్షన్ 1, పారిశుధ్యం 2 చొప్పున రావడం జరిగింది. ప్రధానంగా కొత్త డ్రైనేజీల నిర్మాణం, అనాధరైజ్డ్ కన్ స్ట్రక్షన్, మ్యుటేషన్, హౌజ్ నెంబర్ ఆన్ లైన్, న్యూ పెన్షన్, కుక్కల బెడద లాంటి తదితర సమస్యల పై దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని త్వరితగతిన పరిశీలించి పెండింగ్ లేకుండ సమస్యను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రజావాణిలో నమోదైన ప్రతి సమస్యను విభాగాల ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని...నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ అయాజ్, డిప్యూటీ కమిషనర్ ఖాధర్ మోహియొద్దిన్, డీసిపి బషీర్, డీఈ దేవేందర, వెటర్నరీ ఆఫీసర్ దుర్గప్రసాద్ రెడ్డి, ఏసిపిలు వేణు, శ్రీధర్, సూపరింటెండెంట్ సునీల్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు..

**త్వరలో రెండో దశ మంజూరు**

**పేదలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే: ప్రభుత్వం విప్ ఎమ్మెల్యే విజయరమణరావు**



**సుల్తానాబాద్, జూన్ 1:( ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తోందని తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్లను సోమవారం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఇండ్ల మంజూరులో తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లు అందిస్తోందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాటను చేతల్లో చూపిస్తున్న ప్రభుత్వం ఇదేనని పేర్కొన్నారు. జూన్ నెలలోనే ఇందిరమ్మ ఇండ్ల రెండో దశ మంజూరు ప్రక్రియ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రతి నియోజకవర్గానికి 1,500 నుంచి 2,000 వరకు ఇండ్లను కేటాయించి అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్న ఘనత దేశంలో తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలు, రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నారని అన్నారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని అసంపూర్తిగా వదిలివేసిన వారికి, స్లాబ్ వరకు నిర్మాణం చేపట్టిన వారికి కూడా మరోసారి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పేద కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోవైపు గ్రామీణాభివృద్ధి పనులను వేగవంతం చేస్తోందని చెప్పారు. సుల్తానాబాద్ మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు 770 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అందులో 200 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కాకపోవడంతో వాటిని అధికారులు రద్దు చేశారని వివరించారు. ప్రస్తుతం 140 ఇళ్లు పూర్తికాగా, మిగిలిన వాటిలో 90 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. మరో నెలన్నర రోజుల్లో అన్ని ఇళ్ల ప్రారంభోత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, వివిధ గ్రామాల సర్పంచ్లు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, హౌసింగ్ శాఖ డీఈఈ, ఏఈ పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్‌లో రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ



**కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 1(ప్రజా జ్యోతి ):-** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 19వ డివిజన్ రేకుర్తి హనుమాన్ నగర్ (రోడ్ నెంబర్ 11)లో సోమవారం నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఘనంగా భూమిపూజ నిర్వహించారు. మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ. 10 లక్షల వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టనున్నారు.?ముఖ్య అతిథులుగా మేయర్, డిప్యూటీ మేయర్:?ఈ అభివృద్ధి కార్యక్రమానికి కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ గ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు శాస్త్రోక్తంగా భూమిపూజ చేసి నిర్మా ణ పనులను అధికారికంగా ప్రారంభించారు. నగరంలోని అన్ని డివిజన్లను సమానంగా అభివృద్ధి చేయడమే ధ్యేయమని, ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో మున్సిపల్ యంత్రాంగం ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. కాలనీల్లో రోడ్ల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ సుధాగోని మాధవి - కృష్ణ గౌడ్, మున్సిపల్ అధికారులు, స్థానిక డివిజన్ నాయకులు, హనుమాన్ నగర్ రోడ్ నెంబర్ 11 కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానిక కాలనీ వాసులు సీసీ రోడ్డు పనులు ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు

# అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- 291 దరఖాస్తుల రాక**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ – 01(ప్రజాజ్యోతి)** ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కాగా ప్రజావాణి మొత్తం 291 దరఖాస్తులు వచ్చాయి. డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలలోనూ ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు తగ్గించండి.. గ్రామపంచాయతీ పాలకవర్గానికి విజ్ఞప్తి.....



**ఎల్లారెడ్డిపేట జూన్ 1 (ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డిపేట మండల లోని రాచర్ల బొప్పాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గత వారంలో రోడ్డు వెడల్పుకు తీర్మానం చేసిన ఇండ్లు కోల్పోయే బాధితులు సోమవారం రోజు గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ పాలకవర్గానికి విజ్ఞప్తి చేస్తూ 30 ఫీట్లనే పెట్టాలని దాని ద్వారా రోడ్డు వెడల్పు సరిపోతుందని వెడల్పులు తగ్గించాలని గ్రామ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందించి విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ఇండ్లు కూలిపోయే సంఖ్యా ఎక్కువగా ఉంటుందని ఆర్థిక ఇబ్బందులతో ఉన్న నేటి సమయంలో ఇండ్లు కోల్పోవడం ద్వారా ఇబ్బంది గురవుతామని వారు గ్రామపంచాయతీ ఆవరణలో మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచి సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి కొన్ని ఉప సర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డికి వినతిపత్రం అందజేసి 60 ఫీట్ల కాకుండా 30 ఫీట్లకు వచ్చే విధంగా తీర్మానం చేయాలని ఒక ప్రకటనలో వారు గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని విజ్ఞప్తి చేశారు .

## గుర్తుతెలియని వ్యక్తులు పొలాలలోని వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో పశుగ్రాసం దగ్ధం

**గంభీరావుపేట జూన్ 1 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో సోమవారం రోజున రోజున పొలాల వద్ద వరి కోయాలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో మండుటెండకు ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పొలాలలోని గడ్డివాములు, స్టార్టర్లు, వైర్లు, బోరు పైపులు పూర్తిగా దగ్ధమ య్యాయి. అటుగా వెళుతున్న బ్లూ కోర్ట్స్ సిబ్బంది వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తెచ్చారు. వారికి సహాయంగా కొందరు రైతులు కూడా వచ్చి మంటలను ఆర్పి వేశారు. సంఘటన స్థలానికి ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. రైతులు తమ పశుగ్రాసం దగ్ధమైందని ఆవేదన వ్యక్తం చేశారు.



గుర్తుతెలియని వ్యక్తులు చేసిన పాపానికి మా యొక్క పశుగ్రాసం దగ్ధమైందని అన్నారు. బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ లు రమేష్ మహిపాల్ లను పలువురు అభినందించారు.

## రామయ్యపల్లిలో ఘనంగా సామూహిక ఇందిరమ్మ గృహ ప్రవేశాలు



**ధర్మారం,జూన్1(ప్రజాజ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రామయ్యపల్లి గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గ్రామానికి చెందిన రేగుల శిరీష--సంతోష్, బొమ్మదేవి వాణి--నాగరాజు,ముత్యాల కొమరమ్మ--చంద్రయ్య ,చేర్ల జ్యోతి--రవి కుటుంబాలు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లలో గృహ ప్రవేశం చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ఎంపీడీఓ సుమలత, గ్రామ సర్పంచ్ మూల మంగ మల్లేశం, హౌసింగ్ ఏఈ లక్ష్మన్, గ్రామ కార్యదర్శి సంయుక్తంగా ప్రారంభించారు .అనంతరం వారు లబ్ధిదారులను అభినందిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాల సద్వినియోగంతో సొంత ఇంటి కల సాకారం కావడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి పక్కా నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.గ్రామ ప్రజలు, బంధుమిత్రుల సమక్షంలో గృహ ప్రవేశాలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. కొత్త ఇంటిలో అడుగుపెట్టిన కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మూల బాలయ్య,అమరుగాని లక్ష్మి, ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు కోట మహేందర్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఖమ్మర్‌ఖాన్‌పేటలో స్వచ్ఛ గ్రామ్--సురక్షిత జలవాయు ప్రచార కార్యక్రమం



**ధర్మారం,జూన్ 1(ప్రజాజ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖమ్మర్‌ఖాన్‌పేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ ఇరుగురాల మహేష్ ఆధ్వర్యంలో స్వచ్ఛ గావ్--సురక్షిత జలవాయు ప్రచార కార్యక్రమం--2026 నిర్వహించారు.ఈ సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు--2016 (ఘావీ =బశ్రీవం--2016), సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం మరియు ఈ అంశాలపై గౌరవ సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాల గురించి గ్రామ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలు, ఘన వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.సర్పంచ్ ఇరుగురాల మహేష్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని పిలుపునిచ్చారు. ఇంటి వద్దనే తడి, పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీకి సహకరించాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం, సురక్షితమైన జీవన విధానం కోసం ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మోస్ట్ వాంటెడ్ ధూమ్ ఖాలీద్‌కు పోలీసుల చెక్

### – చనిపోయాడనుకున్న క్రిమినల్ లైవ్‌లో అరెస్ట్
### – రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి ఆపరేషన్ సక్సెస్



**కరీంనగర్ క్రైం,జూన్ 01,ప్రజాజ్యోతి:** దాదాపు పదేళ్లుగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగుతున్న కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ మహ్మద్ అబ్దుల్ వాజిద్ అలియాస్ ఖాలీద్ అలియాస్ ధూమ్ ఖాలీద్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేయడం సంచలనంగా మారింది.చనిపోయాడని అందరూ భావించిన కరుడుగట్టిన నేరస్తుడిని వలవేసి పట్టుకోవడంలో కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి నేతృత్వంలోని ప్రత్యేక బృందం సఫలమైంది.ఈ అరెస్ట్‌తో కరీంనగర్ ప్రజల్లో ఊరట వ్యక్తమవుతోంది.సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..కరీంనగర్ లో ఓ ఇంజనీరింగ్ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో ధూమ్ ఖాలీద్‌పై గతంలో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు.తీవ్రంగా గాయపడిన అతని రెండు కాళ్లను వైద్యులు తొలగించాల్సి వచ్చింది.అనంతరం పోలీసులు అరెస్ట్ చేయగా బెయిల్‌పై బయటకు వచ్చిన ఖాలీద్ పరారయ్యాడు.అప్పటి నుంచి మహారాష్ట్రలోని నాగపూర్,నాందేడ్,చంద్రపూర్, బల్లార్ష ప్రాంతాల్లో ఆశ్రయం తీసుకుంటూ పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్నాడు. కాళ్లు లేకపోయినా నేరాలకు తెరలేపిన ఖాలీద్‌శారీరక వైకల్యం వచ్చినప్పటికీ ధూమ్ ఖాలీద్ తన నేర కార్యకలాపాలను ఆపలేదు.మ హారాష్ట్రలో పలు గ్యాంగ్‌లను ఏర్పాటు చేసి చైన్‌స్నాచింగ్‌లు, దారి దోపిడీలు,గ్యాంగ్ రేప్‌లు వంటి ఘోర నేరాలకు పాల్పడుతున్నట్టు పోలీసుల విచారణలో తేలింది.దర్గాల వద్ద బిక్షగాడి వేషంలో ఆశ్రయం తీసుకుంటూ వాహనాల్లో సంచరిస్తూ నేరాలకు పాల్పడినట్టు సమాచారం.

**కరీంనగర్‌లో పలు కేసులు...**

ధూమ్ ఖాలీద్‌పై కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఐదు,వన టౌన్‌లో రెండు,టూ టౌన్‌లో ఒక కేసు నమోదై ఉన్నాయి.అదే విధంగా మహారాష్ట్రలోని పలు పట్టణాల్లో కూడా అతనిపై కేసులు నమోదయ్యాయి.ఎంతో మంది యువకులను నేరప్రవృత్తిలోకి దింపిన వ్యక్తిగా అతనికి పేరుంది.కరీంనగర్‌లో అతడు పాల్పడిన అనేక ఘటనలకు బాధితులు ఫిర్యాదులు చేయకపోవడంతో మరెన్నో నేరాలు వెలుగులోకి రాలేదని తెలుస్తోంది.

**భార్యను హత్య చేసేందుకు స్కెచ్...**

హైదరాబాద్ సమీపంలోని మేడిపల్లి ప్రాంతంలో జీవిస్తున్న తన భార్యను హత్య చేయాలని గత ఆరు నెలలుగా ధూమ్ ఖాలీద్ ప్రయత్నిస్తున్నట్టు పోలీసుల దర్యాప్తులో బయటపడింది.ఆమెపై దాడి చేసేందుకు కరీంనగర్ పరిసరాల్లో తిరుగుతున్నాడన్న సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.సోమవారం కరీంనగర్‌కు వచ్చిన ఖాలీద్‌ను సీఐ నిరంజన్ రెడ్డి నేతృత్వంలోని ప్రత్యేక బృందం అదుపులోకి తీసుకుంది.

**సీఐ నిరంజన్ రెడ్డి సేవలకు ప్రశంసలు...**

పదేళ్లుగా పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న మోస్ట్ వాంటెడ్ క్రిమినల్‌ను అరెస్ట్ చేయడంలో కీలక పాత్ర పోషించిన కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి, ఆయన బృందంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.నేరస్తుల ఆచూకీ కోసం నిరంతరం నిఘా పెట్టి,పక్కా సమాచారంతో ఆపరేషన్ నిర్వహించి ఖాలీద్‌ను పట్టుకోవడం పోలీసు శాఖలో చర్చనీయాంశమైంది.కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ప్రత్యేకంగా సీఐ నిరంజన్ రెడ్డి బృందాన్ని అభినందించారు. పరారీలో ఉన్న నేరస్తులను పట్టుకునే విషయంలో కరీంనగర్ రూరల్ పోలీసులు ఇతరులకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు.అలాగే రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ సీఐ బృందాన్ని అభినందిస్తూ ప్రత్యేక టాస్క్ ఏర్పాటు చేసి మోస్ట్ వాంటెడ్ నేరస్తుడిని పట్టుకోవడం అభినందనీయమన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.. సంరక్షించాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
### ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పర్యావరణ ఉత్సవాలు కింద మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ, జిల్లా అధికారులు, యువత



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ - 01(ప్రజాజ్యోతి)** వాతావరణ సమతుల్యత.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని.. వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూన్ 1 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు పర్యావరణ ఉత్సవాలలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమీపంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్ సత్యనారాయణ, జిల్లా అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ, జిల్లా అధికారులు, యువత, విద్యార్థులు మామిడి మొక్కలు నాటి నీటిని పోశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడంతో ప్రస్తుతంతో పాటు భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. పర్యావరణ ఉత్సవాల కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమాల్లో అందరినీ భాగస్వామ్యం చేయాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్పుద్దిన్, ఉద్యానవన శాఖ అధికారి శరత్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం యువతకు గర్వకారణం..

## ఇండియన్ అగ్నివీర్‌గా ముగ్గురు యువకుల ఎంపిక

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా ఘన సత్కారం



**ధర్మారం,జూన్ 1(ప్రజాజ్యోతి న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చెందిన ముగ్గురు యువకులు భారత సైన్యంలో అగ్నివీర్‌లుగా ఎంపికై మండలానికి గర్వకారణంగా నిలిచారు.వేల్పుల విజయ్, మేడవేణి అజయ్, సంకరి అజయ్‌లు ఇండియన్ అగ్నివీర్ నియామక పరీక్షల్లో విజయం సాధించి ఎంపిక కావడంతో సోమవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారిని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా యువకులకు శాలువాలు కప్పి అభినందించిన కొప్పుల ఈశ్వర్, దేశ సేవ కోసం భారత సైన్యంలో అడుగుపెడుతున్న యువత మండలానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అగ్నిపథ్ పథకం ద్వారా సైన్యంలో చేరడం గర్వకారణమని, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించి మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.అగ్నివీర్‌లుగా ఎంపికైన ముగ్గురు యువకుల కుటుంబ సభ్యులను కూడా అభినందించిన ఆయన, గ్రామీణ ప్రాంతాల యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని దేశ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. వారి విజయం ఇతర యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నంది మేడారం పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, మోహన్ రెడ్డి, మాజీ పార్టీ అధ్యక్షుడు రాసూరి శ్రీధర్, బుచ్చి రెడ్డి, రాంబాబు, ఆవుల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ లత, కూరపాటి శ్రీనివాస్‌తో పాటు యువకులు, పార్టీ నాయకులు పాల్గొని అగ్నివీర్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

## – కలెక్టర్ చిత్ర మిశ్రా



**కరీంనగర్ బ్యూరో, జూన్ 1 (ప్రజాజ్యోతి )** ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి.. క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం ప్రజావాణికి 188 దరఖాస్తులు వచ్చాయి.ప్రజావాణి కార్యక్రమాన్ని సీఎంఓ అధికారులు పర్యవేక్షిస్తున్నారని.. సిబ్బంది నిబంధనలు పాటిస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీ పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.శాఖల వారీగా పెండింగ్ లో ఉన్నలోకాయుక్త, ఎస్ హెచ్ఆర్సీ తో పాటు కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి**

రెడ్ క్రాస్ సేవలను విస్తరించేందుకు, వరదలు, విపత్తులు, ఆపద వేళ బాధితులకు సహాయం అందించేందుకు ఉద్యోగులు రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం పొందాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## – రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ,జూన్,1:ప్రజాజ్యోతి.** పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారురాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న సామూహిక ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ అర్బన్ మండలం అనుపురం, వేములవాడ పట్టణంలో లాల పల్లె లో ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తయ్యాయని నేడు రాష్ట్రంలో సామూహికంగా ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ నియోజకవర్గంలో గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు..రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తులు పొలాలలోని వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో పశుగ్రాసం దగ్ధం



**గంభీరావుపేట జూన్ 1 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో సోమవారం రోజున రోజున పొలాల వద్ద వరి కోయాలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో మందుబెండకు ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పొలాలలోని గడ్డివాములు, స్టార్టర్లు, వైర్లు, బోరు పైపులు పూర్తిగా దగ్ధవ ంయ్యాయి. అటుగా వెళుతున్న బ్లూ కోర్ట్స్ సిబ్బంది వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తెచ్చారు. వారికి సహాయంగా కొందరు రైతులు కూడా వచ్చి మంటలను ఆర్పి వేశారు. సంఘటన స్థలానికి ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. రైతులు తమ పశుగ్రాసం దగ్గమైందని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు చేసిన పాపానికి మా యొక్క పశుగ్రాసం దగ్ధమైందని అన్నారు. బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ లు రమేష్ మహిపాల్ లను పలువురు అభినందించారు.

# రహింఖాన్పేట గ్రామంలో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

**ఇల్లంతకుంట జూన్ 1(ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రహింకన్పేట్ గ్రామానికి చెందిన ఏనుగుల నరేష్ ఏనుగుల మలయ్య ల మీద ఎస్ సి ఎస్ టి కేసు నమోదు చేసినట్లు ఇల్లంతకుంట ఎస్ ఐ సిరిసిల్ల. అశోక్ తెలిపారు వివరాల్లోకి వెళ్తే రహింకన్పేట గ్రామానికి చెందిన దొంతి పద్మ ఐకెపి సెంటర్ వివో గా పనిచేస్తుంది తేదీ: 01.06.2026 రోజున పద్మ ఇంటి మీదకి గ్రామానికి చెందిన ఏనుగుల నరేష్ అతని తండ్రి ఏనుగుల మల్లయ్య ఇద్దరు వ్యక్తులు వచ్చి ఫిర్యాదుదారులని కులం పేరుతో దూషించి పద్మ మరిది దొంతి సుధాకర్ ను పద్మ భర్త దొంతి మల్లయ్యను చేతులతో కొట్టి బూతులు తిట్టిన ఏనుగుల నరేష్ ఏనుగుల మల్లయ్య పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్ట ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు

# ఇందిరమ్మ నూతన గృహప్రవేశం



**గంభీరావుపేట జూన్ 1 ( ప్రజా జ్యోతి)** గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇల్లును గ్రామ సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ రాజారాం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎంపీ ఓ సుధాకర్, ఉపసర్పంచ్ కోరెల్లి రామచంద్రం రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు



**వేములవాడ,జూన్,1:ప్రజాజ్యోతి.** వేములవాడ రూరల్ చెక్కపల్లి గ్రామంలో జక్కుల అనిత మహేష్ గార్ల నూతన ఇందిరమ్మ ఇల్లు ం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. గృహ నిర్మాణ శాఖ మంత్రి పొం గ ంలేటి శ్రీనివాస్ రెడ్డి. గారి ఆదేశాల మేరకు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాలలో భాగంగా ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడ్డిక లక్ష్మీ. శ్రీనివాస్ రెడ్డి ఉపసర్పంచ్ అనిల్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎడపల్లి నాగరాజు వార్డు మెంబర్లు తల్లారి సురేష్ పంచాయతీ సెక్రెటరీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## వివోఏల నిరసన దీక్షకు మహిళా సంఘాల అధ్యక్షుల సంఘీభావం.



**కొనరావుపేట,జూన్.01(ప్రజా జ్యోతి)** న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కోనరావుపేట మండలంలోని వివోఏలు చేపట్టిన నిరవధిక సమ్మెకు మండలంలోని మహిళా సంఘాల ప్రతినిధుల నుంచి పూర్తిస్థాయిలో మద్దతు లభిస్తోంది. మండల కేంద్రంలో వివోఏలు చేపట్టిన సమ్మె శిబిరానికి సోమవారం మండలంలోని 21 గ్రామాలకు చెందిన 41 మహిళా సంఘాల అధ్యక్షులు తరలివచ్చి వారికి సంఘీభావం ప్రకటించారు. వివోఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వారిని గుర్తించి ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో అన్ని గ్రామాల అధ్యక్షులు, పాల్గొన్నారు.

## అపహరించిన మొబైల్ ఫోన్ ను సాంకేతిక పరిజ్ఞానంతో స్వాధీనం

### – ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్



**ముత్తారం,జూన్,01 (ప్రజా జ్యోతి)** నవాబ్‌పేట్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ వేగోల శ్రీనివాస్ పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను ముత్తారం పోలీసులు గుర్తించి బాధితుడికి అందజేశారు.తన ఆటోలో ప్రయాణించిన వారిలో ఎవరో మొబైల్ ఫోన్‌ను అపహరించారని శ్రీనివాస్ సోమవారం ముత్తారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న ఎస్ఐ ఎన్.రవికుమార్ వెంటనే స్పందించి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మొబైల్ ఫోన్ లైవ్ లొకేషన్‌ను ట్రేస్ చేశారు.అనంతరం మొబైల్ ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకుని బాధితుడికి అప్పగించారు.తన పోయిన మొబైల్ తిరిగి లభించడంతో శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తూ, పోలీసుల తక్షణ స్పందన, సేవాభావానికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసులు చురుకుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు అభినందించారు.

# ఐఐటీ అకాడమీకి ఐఐటీ-జేఈఈ (అడ్వాన్స్‌డ్) లో అల్ఫోర్స్ అఖండ విజయం




**కరీంనగర్ ఎడ్యుకేషన్,జూన్ 1 (ప్రజాజ్యోతి )**సోమవారం ప్రకటించిన ఐఐటీ–జేఈఈ (అడ్వాన్స్‌డ్) 2026 ఫలితాలలో అల్ఫోర్స్ ఐఐటీ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి విశిష్ట ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.అల్ఫోర్స్ విద్యార్థి కె. ప్రజ్ఞాన్ దీపక్ ఆల్ ఇండియా 75వ ర్యాంకు సాధించగా, సి.హెచ్. లక్ష్మీహాసిని 400వ ర్యాంకు, ఎన్. రత్నప్రకాశ్ 497వ ర్యాంకు, బి. లిఖిత్ సాయి 785వ ర్యాంకు, ఎం. వశిష్ఠ 800వ ర్యాంకు, బి. స్పందన 954వ ర్యాంకు, కె. ధనుష్ 1294వ ర్యాంకు, ఎం. జోహన్ 1400వ ర్యాంకు, పటేల్ అక్షయ 1488వ ర్యాంకు, సి.హెచ్. అభిరామ్ రావు 1618వ ర్యాంకు, ఎ. సత్యవర్ధన్ 1678వ ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ ఖ్యాతిని మరింత పెంచారు.ఈ ఫలితాలలో 1,000 లోపు 6 మంది, 2,000 లోపు 11 మంది, 3,000 లోపు 19 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడం విశేషమని నరేందర్ రెడ్డి తెలిపారు.పటిష్ట ప్రణాళికతో కూడిన బోధన, నిరంతర పర్యవేక్షణ, అధ్యాపకుల అంకితభావం, విద్యార్థుల అహర్నిశల కృషి ఈ ఘన విజయానికి కారణమయ్యాయని తెలిపారు. ఇటీవల ప్రకటించిన ఈఏపీసెట్–2026 ఫలితాలలో కూడా అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత ర్యాంకులు సాధించినట్లు పేర్కొన్నారు.

కరీంనగర్ జిల్లాలో తొలిసారిగా ఐఐటీ కోచింగ్‌ను అందించి, అనేక మంది విద్యార్థులను దేశంలోని ప్రతిష్ఠాత్మక ఐఐటీలలో ప్రవేశాలు పొందేలా తీర్చిదిద్దిన మొదటి మరియు ఏకైక విద్యాసంస్థ అల్ఫోర్స్ అని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి ఏడాది అల్ఫోర్స్ అందిస్తున్న నాణ్యమైన శిక్షణ ఫలితంగా ఐఐటీలలో సీట్లు సాధించే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందన్నారు.

రాబోయే నీట్–2026 ఫలితాలలో కూడా అల్ఫోర్స్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తారనే నమ్మకాన్ని డాక్టర్ నరేందర్ రెడ్డి వ్యక్తం చేశారు.ఐఐటీ–జేఈఈ (అడ్వాన్స్‌డ్) 2026లో అద్భుత ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మరియు అధ్యాపక బృందాన్ని ఆయన హృదయపూర్వకంగా అభినందించారు.

# 15వ వార్డు లాలపల్లి లబ్ధిదారులకు ఉపశమనం రూ. 4 వేల కనెక్షన్‌కు కిలోమీటరు మేర ఉచితంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటు

**– పనులను స్వయంగా పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు..**

**– ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన వార్డు ప్రజలు**





**వేములవాడ,జూన్,1:ప్రజాజ్యోతి.** వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు లాలపల్లి ప్రాంతంలో ప్రజల దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. ఎన్పీడీసీఎల్ (ఎన్ పి డి సి ఎల్ ) నిబంధనల ప్రకారం నాలుగు వేల రూపాయలు చెల్లించి విద్యుత్ కనెక్షన్ తీసుకున్న లబ్ధిదారుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపింది. ఇందులో భాగంగా దాదాపు కిలోమీటర్ మేర ఉచితంగా నూతన విద్యుత్ స్తంభాలను (కరంట్ పోల్స్) మంజూరు చేసి, వాటిని ఏర్పాటు చేసే పనులను ప్రారంభించారు. సోమవారం పట్టణంలో మొట్టమొదటిసారిగా లాలపల్లిలో ఏర్పాటు చేసిన ఈ నూతన విద్యుత్ స్తంభాలను, లైన్ల పునరుద్ధరణ పనులను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్వయంగా పరిశీలించారు.?ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో, ఆయన సహకారంతో పట్టణంలో మౌలిక వసతుల కల్పనే ప్రధాన లక్ష్యంగా మున్సిపల్ పాలకవర్గం పనిచేస్తోందని స్పష్టం చేశారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడమే కాకుండా, ప్రతి వార్డులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు.?గత కొంతకాలంగా 15వ వార్డు పరిధిలోని లాలపల్లిలో సరైన విద్యుత్ స్తంభాలు లేక, లో–వోల్టేజీ సమస్యతో పాటు రాత్రి వేళల్లో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. నిబంధనల ప్రకారం రుసుము చెల్లించిన లబ్ధిదారులకు అదనపు భారం పడకుండా, దాదాపు కిలోమీటరు మేర ఉచితంగా స్తంభాలు వేయించి విద్యుత్ కనెక్షన్లు ఇప్పించేందుకు విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ఈ ప్రక్రియను పూర్తి చేయించినట్లు తెలిపారు రాబోయే రోజుల్లో పట్టణంలో ఇంకా ఎక్కడైనా విద్యుత్, డ్రైనేజీ, తాగునీరు వంటి సమస్యలు ఉంటే వాటన్నింటినీ వార్డుల వారీగా, ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వార్డుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పుల్కం రాజు పేర్కొన్నారు. ?తమ వార్డులో ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న విద్యుత్ సమస్యను పరిష్కరించి, కిలోమీటరు మేర ఉచితంగా కొత్త స్తంభాలు వేయించినందుకు 15వ వార్డు ప్రజలు, స్థానిక నాయకులు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుకు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ విద్యుత్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు

# ఇసుక దందాలో ప్రమేయం నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తా:

## – మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ధర్మారం,జూన్ 1(ప్రజాజ్యోతి న్యూస్):ఇసుక దందాలో తాను డబ్బులు తీసుకున్నట్లు ఆధారాలతో నిరూపిస్తే మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.ధర్మారం మండలంలో ఆదివారం రాత్రి సంభవించిన గాలివాన బీభత్సంతో జరిగిన నష్టాన్ని సోమవారం పరిశీలించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తనపై చేస్తున్న ఆరోపణలను ఖండించారు.మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎలాంటి ఆధారాలు లేకుండానే తనపై విమర్శలు చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణా విస్తృతంగా సాగిందని ఆరోపించారు. ముఖ్యంగా నేరేళ్ల గ్రామం నుంచి మానేరు ఇసుకను ప్రతిరోజూ వందలాది లారీల ద్వారా తరలించేవారని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా కారణంగా పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు.నేరేళ్లలో అక్రమ ఇసుక రవాణాకు వ్యతిరేకంగా ఆందోళన చేసిన దళితులపై అప్పటి ప్రభుత్వం థర్డ్ డిగ్రీ ప్రయోగించిందని ఆరోపించిన మంత్రి, ఆ ఘటనలపై స్పందించని కొప్పుల ఈశ్వర్ ఇప్పుడు ధర్మపురి నియోజకవర్గంలో ఇసుక దందాలో తనకు వాటా ఉందంటూ నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు.ఇసుక అక్రమ రవాణాలో తన ప్రమేయం ఉందని, దానికి సంబంధించి డబ్బులు తీసుకున్నట్లు స్పష్టమైన ఆధారాలు చూపిస్తే వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సవాల్ విసిరారు. రాజకీయ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని సూచించారు. మంత్రి వెంట ధర్మారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,ఏఎంసి చైర్మన్ రూపుల నాయక్,మాజీ ఎంపీపీ కొడారి హనుమయ్య, ధ్యాగేటి ఉదయ్ కుమార్, ప్రదీప్ రెడ్డి, డైరెక్టర్ కాంపల్లి రాజేశం,యూత్ అధ్యక్షులు సోగాల తిరుపతి,కాడే సూర్యనారాయణ,దేవి జనార్ధన్,ఎదు ల్ల.అంజయ్య, డైరెక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
..ప్రాధాన్యతా క్రమంలో పనులు గుర్తించి
కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి
..ఆమోదాల కోసం ప్రతిపాదనలు
త్వరితగతిన సమర్పించాలి
...గోదావరి పుష్కరాలు-2027
ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్-1 ప్రజా జ్యోతి;** గోదావరి పుష్కరాలు-2027 నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన అభివృద్ధి, మౌలిక వసతుల పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన పనులపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యాచరణ ప్రణాళికను వివరించారు.ఀఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గోదావరి పుష్కరాల ఏర్పాట్ల కోసం ఎండోమెంట్స్ శాఖ నిధులు విడుదల చేసిన నేపథ్యంలో ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాల్సిన పనులను గుర్తించి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆర్ అండ్ బీ శాఖకు కొంత నిధులు కేటాయించినందున అవసరమైన పనులను గుర్తించి, వాటి అంచనాలు, ప్రతిపాదనలను రూపొందించి సంబంధిత ఆమోదాల కోసం వీలైనంత త్వరగా సమర్పించాలని సూచించారు.
పుష్కరాల సందర్భంగా భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని, రహదారులు, ఘాట్లు, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్యం తదితర అంశాలకు సంబంధించిన పనులను ముందస్తుగా పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి గోదావరి పుష్కరాలను విజయవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ ఈఈ భావ్ సింగ్, ఎండోమెంట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ సుప్రియ, ఇరిగేష ✓న్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో గా దివ్య దర్శన రావు.

**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 1 (ప్రజా జ్యోతి)**
కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ ఇన్చార్జి అభివృద్ధి అధికారిగా. దివ్యదర్శనరావు సోమవారం రోజున బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ఎంపీడీవో గా పని చేసిన. కలికోట రామ్మోహన చారి చిగురు మామిడి మండలానికి బదిలీపై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన ఈయన. సుల్తానాబాద్ ఎంపీడీవో గా పనిచేస్తున్నాడు.



# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

...అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను
పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -01 ప్రజా జ్యోతి;** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లాలో వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చేస్తున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జూన్ 2న రాష్ట్రం ఆవిర్భవించి 12 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జూన్ 2న జరిగే అవతరణ దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ విప్ శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరు అవుతారని, ఉదయం 7.45 గంటలకు ముఖ్య అతిథి కలెక్టరేట్ కు చేరుకుంటారని, ఉదయం 7.50 గంటలకు గౌరవ వందనం, ఉదయం 7.51 నుంచి 7.58 వరకు అమరవీరులకు నివాళి ఉంటుందని అన్నారు.వేడుకలలో ఉదయం 8 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, జాతీయ గీతాలపన, తెలంగాణ జీతాలపన కార్యక్రమాలు ఉంటాయని , ఉదయం 8.16 నుంచి 8.20 వరకు పరేడ్ ఉంటుందని, అనంతరం ముఖ్య అతిథి తన సందేశం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం ప్రశంసా పత్రాల పంపిణీ ఉంటుందని అన్నారు.అవతరణ దినోత్సవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందిగా పూర్తి చేయాలని, సౌండ్ సిస్టం, విద్యుత్ సరఫరా, డయాజ్, టెంట్ , బ్యారికేడ్లు వంటి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు డీసీపీ రామ్ రెడ్డి, జిల్లా పౌర సరఫరా అధికారులు శ్రీనాథ్, శ్రీకాంత్,పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజయ్య,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో ఇద్దరిపై కేసు నమోదు

ధర్మారం, జూన్ 1 (ప్రజాజ్యోతి న్యూస్): ధర్మారంలో జిరాక్స్ సెంటర్ నిర్వహిస్తున్న నరేందర్ రెడ్డి పై హత్యాయత్నానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై ధర్మారం పోలీసులు కేసు నమోదు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం,పెద్దపల్లికి చెందిన మన్నె రాజశేఖర్,బొజ్జ నరేష్‌లు కలిసి ధర్మారం మండలానికి చెందిన నలిమెల నరేందర్ రెడ్డిపై అనుమానం పెంచుకుని అతడిని హతమార్చాలని కుట్ర పన్నినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ క్రమంలో రాజశేఖర్ కత్తితో నరేందర్ రెడ్డిపై దాడి చేయగా, ఆయన తలపై మరియు ముక్కుపై రక్తగాయాలయ్యాయి.ఈ ఘటనపై బాధితుడు నలిమెల నరేందర్ రెడ్డి భార్య లావణ్య ధర్మారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు మన్నె రాజశేఖర్, బొజ్జ నరేష్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం. ప్రవీణ్ కుమార్ తెలిపారు.గాయపడిన నరేందర్ రెడ్డికి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాలు





**ముస్తాబాద్, జూన్ 1 ( ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామూహిక ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏ పేద కుటుంబం గుడిసెల్లో నివసించకుండా ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో సొంతింటిలో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తూ, దళారీల ప్రమేయం లేకుండా లబ్ధిదారుల ఖాతాల్లోనే నేరుగా నిధులు జమ చేస్తున్నామని తెలిపారు. దీంతో పేద ప్రజల ముఖాల్లో ఆనందం కనిపిస్తోందని పేర్కొన్నారు.అలాగే రెండో విడతలో మరో రెండున్నర లక్షల ఇళ్లను మంజూరు చేయడం ప్రభుత్వం పేదల పట్ల చూపుతున్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తూ ప్రతి సంక్షేమ పథకాన్ని పేదలు, మహిళలకు చేరవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఎదుగుతోందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు, మండల ఉపసర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు తాళ్ల విజయ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు రంజాన్ నరేష్, ఎదునూరి భానుచందర్, ఆరుట్ల మహేష్‌రెడ్డి, బద్దిపడిగే అనిల్‌రెడ్డి, మిడిదొడ్డి భానుకుమార్, ఎద్దండి మహేందర్‌రెడ్డి, ఉచ్చిడి బాల్‌రెడ్డి, సారగు రాకేష్, బండారి సాయి, తలారి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది:

## – మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ధర్మారం,జూన్1(ప్రజాజ్యోతి న్యూస్):అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు.ధర్మారం మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు,గాలివానల కారణంగా తడిసిన ధాన్యం, మక్కజొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.సోమవారం మండలంలో వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని పరిశీలించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు.తడిసిన ధాన్యం, మక్కజొన్నల కొనుగోలుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రైతులు పండించిన పంటకు గిట్టుబాటు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.వ్యవసాయదారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అకాల వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రైతుల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా పరిగణిస్తోందని, ఎవరూ నష్టపోకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,ఏఎంసి చైర్మన్ రూపుల నాయక్,మాజీ ఎంపీపీ కొడారి హనుమయ్య, ధ్యాగేటి ఉదయ్ కుమార్, కాడే సూర్యనారాయణ,దేవి జనార్ధన్,ఎదుల్ల.అంజయ్య,వివిధ గ్రామాల సర్పంచులు, మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరుతున్న పేదల సొంతింటి కల.

**కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన మేయర్, కమిషనర్**

**ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు.**





**కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 1(ప్రజాజ్యోతి ):–** ఇండ్లు లేని పేద కుటుంబాలకు... సొంత ఇల్లు కలను నెరవేర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం ఇందిరమ్మ గృహాల పథకం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టింది. ఇందులో భాగంగా మొదటి విడుతలో కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్లలో ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను సోమవారం రోజు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, పలువురు పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభం చేశారు. నగరంలోని మల్కాపూర్, లక్ష్మీపూర్ ప్రాంతాల్లో ఇందిరమ్మ నివాస గృహాలను ప్రారంభం చేశారు. అనంతరం ఇందిరమ్మ లబ్ధిదారులతో కలిసి సాంప్రదాయ బద్దంగా ప్రత్యేక పూజలు చేస్తూ... రిబ్బన్ కట్ చేసి... గృహప్రవేశాలు చేయించారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక అద్దె ఇండ్లలో అవస్థలు పడ్డామని, మేయర్, కమీషనర్ చేతుల మీదుగా సొంతింట్లోకి అడుగుపెట్టడం చాలా ఆనందంగా ఉందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. సొంతింటి కలను సాకారం చేసిన ప్రభుత్వానికి, నగరపాలక సంస్థ అధికారులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని తెలిపారు. నగరంలో సొంత ఇల్లు లేని పేద కుటుంబాలకు గూడు కల్పించడమే ప్రభుత్వాల ముఖ్య ఉద్దేశమన్నారు. మొదటి విడుతలో అర్హులైన పేదలను ఇందిరమ్మ నివాస గృహాల పథకానికి ఎంపిక చేసి... వారి సొంతింటి కలను నిజం చేస్తున్నట్లు తెలిపారు. మొదటి విడుతతో పాటు రెండో విడుతలో కూడ అర్హులైన ప్రతి పేదకుటుంబానికి లబ్ధి చేకూరేలా పారదర్శకంగా ఇండ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి తో పాటు ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని తెలిపారు.

కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నగరపాలక సంస్థ మరింత వేగవంతం చేసిందన్నారు. మొదటి విడుతలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నగరంలో ఇప్పటి వరకు మొత్తం 524 ఇందిరమ్మ ఇండ్ల స్లాబ్ లను పూర్తి చేసి...చివరి దశ పనులు పూర్తి చేసేలా చర్యలు తీస్కోని ప్రారంభానికి సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో పలు నివాస గృహాల నిర్మాణం పూర్తి కావడంతో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం పెద్ద ఎత్తున ప్రారంభోత్సవాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 105 నివాస గృహాల ప్రారంభోత్సవాలు పూర్తి కాగా... మరిన్ని నివాస గృహాల ప్రారంభోత్సవాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండో విడుత లబ్ధిదారుల ఎంపికకు కూడ ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు, నిబంధనల మేరకు నగరపాలక సంస్థ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల ను వేగవంతం గా పూర్తి చేసి ప్రారంభోత్సవాలు చేస్తామని తెలిపారు. నిర్మాణం చేసిన ఇందిరమ్మ ఇండ్ల కు నగరపాలక సంస్థ ద్వారా త్రాగు నీటి వసతి, కావల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ కాంతాల జగన్ రెడ్డి, కార్పోరేటర్ వైద్యుల అంజన్ కుమార్, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మోహియోద్దిన్, హౌజింగ్, నగరపాలక సంస్థ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో వ్యక్తి మృతి



**మంథని, జూన్ 01 (ప్రజాజ్యోతి):** మంథని మండలం గుమ్నూరు గ్రామపంచాయతీ పరిధి లక్ష్మీపురం కు చెందిన చిందం మహేష్ (41) అనే వ్యక్తి ఎండ తీవ్రతతో మృతి చెందాడు. ఎండ తీవ్రంగా ఉండడం తో హఠాత్తుగా కళ్ళు తిరిగి కింద పడటంతో చెవిలో నుంచి రక్తం కారి హఠాత్తుగా మృతి చెందాడు. మహేష్ గత 20 సంవత్సరాల గా ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఇదే క్రమంలో డ్రైవర్ గా పనిచేస్తున్న మహేష్ ఎండ తీవ్రత తాళలేక అకస్మాత్తుగా మృతి చెందాడు.

# పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

- మాజీ సర్పంచుల అరెస్టులు దారుణం
- అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అణచలేరు
- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంజయ్య



**చిగురుమామిడి; జూన్ 01, ప్రజా జ్యోతి** గ్రామ పంచాయతీలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నివాస ముట్టడికి వెళ్లేందుకు ప్రయత్నించిన మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్లలో నిర్బంధించడం దారుణమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెల్లవారుజామునే చిగురుమామిడి సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు జక్కుల రవీందర్‌తో పాటు మాజీ సర్పంచులు బోయిని శ్రీనివాస్, బెజ్జంకి లక్ష్మణ్, ముప్పిడి నరసింహారెడ్డి తదితరులను అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు. తమ పదవీకాలంలో గ్రామాభివృద్ధి కోసం అప్పులు చేసి పనులు చేపట్టి పూర్తి చేసినప్పటికీ ఇప్పటివరకు బిల్లులు చెల్లించకపోవడంతో మాజీ సర్పంచులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసేందుకు వెళ్తున్న వారిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు. అక్రమ అరెస్టులతో సర్పంచుల ఉద్యమాన్ని అణచివేయలేరని, వారికి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికలకు ముందు పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ సర్పంచులు ఎన్నిసార్లు వినతిపత్రాలు అందజేసినా స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. మాజీ సర్పంచుల పదవీకాలం ముగిసి దాదాపు 32 నెలలు గడిచినా బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు జక్కుల రవీందర్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు అప్పులు చేశామని, బిల్లులు విడుదల కాకపోవడంతో వడ్డీలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల

# 'ఖేత్ బచావో అభియాన్' అవగాహన సదస్సు

బీర్‌పూర్, జూన్ 01 (ప్రజా జ్యోతి): భూసారాన్ని రక్షించుకుంటూ, పెట్టుబడులు తగ్గించి లాభసాటి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 నుండి జూన్ 30 వరకు నెల రోజుల పాటు అన్ని మండలాల్లోని గ్రామ పంచాయతీలలో నిర్వహించ తలపెట్టిన "ఖేత్ బచావో అభియాన్" (నేల సంరక్షణ ఉద్యమం) అవగాహన సదస్సులు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఇంద్రానగర్ గ్రామ పంచాయతీలో స్థానిక సర్పంచ్ శ్రీలత అధ్యక్షతన రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏవో తిరుపతి మాట్లాడుతూ.. రైతులు భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులను వాడాలని, యూరియా మరియు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ, బయో ఎరువుల వాడకాన్ని పెంచడం ద్వారా నేల తల్లిని కాపాడుకోవచ్చని వివరించారు. నిరంతరం ఏక పంటలు వేయకుండా పంట మార్పిడి పద్ధతులు, అంతర పంటల సాగు మరియు లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గు చూపాలని కోరారు. పర్యావరణానికి హాని కలిగించే వరి కొయ్యలను కాల్చకుండా, వాటిని భూమిలోనే కుళ్ళింపజేసి సేంద్రియ ఎరువుగా మార్చే ఆధునిక పద్ధతులను రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యకరమైన దిగుబడులు సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంద్రానగర్ గ్రామ సర్పంచ్ శ్రీలత రాజ్ కుమార్, వార్డు సభ్యులు పూదూరి రాజేందర్, స్థానిక రైతులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు వద్లూరి శిరీష, అయ్యోరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చి రొట్టె (జిలుగు) పంపిణీ ప్రారంభం -

- సేంద్రియ సాగుకు రైతులు ముందుకు రావాలి : ఏనుగు ముత్యం రెడ్డి

**రాయికల్, జూన్ 01 (ప్రజా జ్యోతి)** వర్షాకాల పంట సాగుకు రైతులను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ భూపతిపూర్ ఆధ్వర్యంలో పచ్చి రొట్టె (జిలుగు) విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని సంఘం అధ్యక్షులు ఏనుగు ముత్యం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చి రొట్టె పంట సాగు చేయడం ద్వారా నేల సారవంతం పెరిగి, తదుపరి పంటలకు అవసరమైన పోషకాలు సమృద్ధిగా అందుతాయని తెలిపారు. రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తూ పచ్చి రొట్టె పంటను విస్తృతంగా సాగు చేయాలని సూచించారు. భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు రసాయన ఎరువుల



వినియోగాన్ని తగ్గించడంలో ఈ పంట కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్, సహాయ వ్యవసాయ అధికారి పద్మావతి, డైరెక్టర్ నేతుల లక్ష్మీనారాయణ, నాయకులు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మహేశ్వర్ రావు, సంఘం సిబ్బంది రాజేష్, రంజిత్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు విత్తనాలు,ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవు

- వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాల్లో నిబంధనలు తప్పనిసరి
- మండల వ్యవసాయ అధికారి జింక అనూష..



**ముత్తారం,జూన్,01 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం రోజు విత్తనాలు, ఎరువులు,పురుగుమందుల డీలర్లతో మండల వ్యవసాయ శాఖ అధికారి జింక అనుష ఆధ్వర్యం ఓలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని ఫెర్టిలైజర్ దుకాణాల యజమానులు, డీలర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జింక అనూష మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు మాత్రమే విక్రయించాలని డీలర్లకు సూచించారు. వ్యవసాయ శాఖ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ వ్యాపార సంస్థల్లో స్టాక్ రిజిస్టర్,బిల్ బుక్,స్టాక్ రిపోర్టులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నిర్వహించాలని తెలిపారు. ఎరువుల డీలర్లు ఈ–పాస్‌లో నమోదైన నిల్వలు,గ్రౌండ్ బ్యాలెన్స్ వివరాలను క్రమం తప్పకుండా సరిచూసుకోవాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసే ప్రతి ఉత్పత్తికి తప్పనిసరిగా రసీదు అందించాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ అధిక ధరలకు విక్రయాలు చేయరాదని హెచ్చరించారు. విత్తనాలు,ఎరువులు,పురుగుమందులను అధిక ధరలకు విక్రయించినా,నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం నిర్వహించినా సంబంధిత డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే లైసెన్స్ పొందిన డీలర్లు మాత్రమే విత్తనాలు,ఎరువులు, పురుగుమందుల విక్రయాలు చేపట్టాలని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు అందించడంతో పాటు పారదర్శకంగా వ్యాపారం నిర్వహించడం ప్రతి డీలర్ బాధ్యత అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ సిబ్బంది,డీలర్లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరిస్తాం: జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల టౌన్, జూన్ 01 (ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో భాగంగా ఆయన 16 మంది అర్జీదారుల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి ఫిర్యాదుపై పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను ఆలస్యం చేయకుండా చట్టపరిధిలో పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.

# ప్రీ ప్రైమరీ పాఠశాల మంజూరు చేయాలని ప్రజావాణిలో నిరసన



కథలాపూర్, జూన్ 1(ప్రజాజ్యోతి): మండలంలోని చింతకుంట గ్రామానికి ప్రీ ప్రైమరీ పాఠశాల మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ పాలకవర్గం సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించింది. గ్రామంలో చిన్నారుల విద్యాభివృద్ధి కోసం ప్రీ ప్రైమరీ పాఠశాల అత్యవసరమని వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయితే ప్రజావాణిలో అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కలిసి ప్రజావాణి హాల్లోనే నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. చింతకుంట గ్రామానికి ఈ విద్యా సంవత్సరంలోనే ప్రీ ప్రైమరీ పాఠశాల మంజూరు చేసే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని సర్పంచ్ నాగం భూమయ్య హెచ్చరించారు. గ్రామంలోని చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించాలంటే ప్రీ ప్రైమరీ పాఠశాల ఏర్పాటు తప్పనిసరి అని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి గ్రామ ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగం భూమయ్య, ఉపసర్పంచ్ పోకతోట లింబాద్రి, అందే రాణి, చెదలు అంజమ్మ, సుజాత,గంగు, అంజయ్య, శేఖర్, మహేష్ పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి మృతి.. ఎస్సారెస్పీ కాలువలో మృతదేహం గుర్తింపు

రాయికల్, జూన్ 01 (ప్రజా జ్యోతి)రాయికల్ మండలం మూటపల్లి గ్రామానికి చెందిన గుమ్ముల రాజం (54), గంగపుత్ర కులానికి చెందిన వ్యక్తి, మతిస్థిమితం సరిగా లేక గత 20 సంవత్సరాలుగా గ్రామ పరిసరాల్లో తిరుగుతూ జీవనం సాగిస్తున్నాడు. అతను ఎర్రగడ్డ ఆసుపత్రితో పాటు జగిత్యాలలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మందులు వాడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ నెల 27న రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన రాజం తిరిగి ఇంటికి రాకపోవడంతో భార్య గుమ్ముల భూమక్క, కుమారులు, బంధువులు సమీప గ్రామాల్లో విస్తృతంగా గాలించినప్పటికీ అతని ఆచూకీ లభించలేదు.ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం సుమారు 3:30 గంటలకు వడ్డెర కాలనీ శివారులోని ఎస్సారెస్పీ కాలువలో ఒక వ్యక్తి మృతదేహం ఉన్నట్లు సంఘపు రమేష్ భూమక్కకు సమాచారం అందించాడు. వెంటనే అక్కడికి వెళ్లిన ఆమె, కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని అతడు ధరించిన దుస్తుల ఆధారంగా తన భర్త గుమ్ముల రాజంగా గుర్తించింది.మృతుడు మతిస్థిమితం సరిగా లేక తరచూ ఎటూ ఇటూ తిరుగుతూ ఉండేవాడని, బయటకు వెళ్లిన సమయంలో వడదెబ్బ కారణంగా లేదా ఇతర కారణాలతో మృతి చెంది ఉండవచ్చని, తన భర్త మృతిపై ఎలాంటి అనుమానం లేదని గుమ్ముల భూమక్క పోలీసులకు ఫిర్యాదు చేసింది.భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ దేవేందర్ తెలిపారు.

# ప్రవేశాలు పొందిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

కథలాపూర్, జూన్ 1(ప్రజాజ్యోతి): కథలాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన విద్యా సంవత్సరానికి ప్రవేశాలు పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న నూతన సిలబస్‌కు సంబంధించిన ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ కె. అచ్యుత్ రాజు మాట్లాడుతూ, మండలం మరియు పరిసర ప్రాంతాలకు చెందిన పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరి ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన,




మెరుగైన విద్యా వాతావరణాన్ని వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఇంకా ప్రవేశాలు కొనసాగుతున్నందున అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ కె. అచ్యుత్ రాజు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామాజీపేట్ శ్రీకృష్ణ యాదవ సంఘాల అధ్యక్షులు గా వాసరి రవి యాదవ్, నేతుల తిరుపతి యాదవ్





రాయికల్, జూన్ 01 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలం రామాజీపేట్ గ్రామానికి చెందిన శ్రీకృష్ణ యాదవ సంఘాలకు ఇద్దరు చొప్పున నలుగురు పెద్దమనుషులను ఎన్నుకున్నారు. పెద్ద సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గా నేతుల తిరుపతి యాదవ్, సంఘ సాయిలు యాదవ్, మరొక సం ఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గా వాసరి రవి యాదవ్, మ్యాకల రాజారెడ్డి యాదవ్ లను ఎన్నుకున్నారు. సంవత్సరానికి ఒక్క సారి జరిగే సర్వసభ్య సమావేశంలో ఆదాయవ్యయాలను సరిచూ సుకుని, చేపట్టిన కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం రెండు సంఘాలకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి, పటిష్ఠతకు, యాదవుల ఐక్యత కు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల సభ్యులు వేల్పుల స్వామి యాదవ్, గుర్రు మల్లారెడ్డి యాదవ్, గొనె విష్ణు యాదవ్, మర్రి తిరుపతి యాదవ్, గడ్డం మల్లారెడ్డి యాదవ్, బోయిని నరేందర్ యాదవ్, ఎట్టెం గంగారెడ్డి యాదవ్, సంఘ రాజన్న యాదవ్, వీరవేని మహేష్ యాదవ్, సుధాకర్ యాదవ్, మ్యాకల రాజేష్ యాదవ్ ఇరు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామస్తుల సౌకర్యార్థం బాడీ ఫ్రీజర్ అందజేత.

రాయికల్, జూన్ 01 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన విశ్రాంత గ్రామ కార్యదర్శి ఎనుగంటి రాములు యొక్క కుమారుడు ఎనుగంటి జగన్, వారి తాత నానమ్మల జ్ఞాపకార్థంగా "బాడీ ఫ్రీజర్" కొనుగోలు చేసి గ్రామస్తుల,ఇతర ప్రజల సౌకర్యార్థం సోమవారం మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి,జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ చేతుల మీదుగా రామాజీపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి కి,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు అందజేసారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి,జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ వసంత మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం సేవ భావం తో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని వారు అన్నారు .గ్రామాల్లో యువత సేవ కార్యక్రమాల్లో పాల్గొనాల ని,మానవ సేవయే మాధవ సేవ అని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో



గ్రామ పంచాయతీ కార్యదర్శి బంధారపు మహేష్,ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి,దాత ఎనుగంటి రాములు, మాజీ సర్పంచ్ లు వాసరి రవి,దశమందం వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ జకిలేటి హరీష్ రావు,వార్డ్ సభ్యులు చిలివేరి జల,ఏనుగంటి లావణ్య,మర్రి కళ్యాణి,కంటే భూమేష్, తొట్లే విష్ణు గ్రామ నాయకులు కోలరాజు, అనుపురం సత్యం గౌడ్,దుగ్యాల రమాపతిరావు,యాచమనేని సంతోష్ రావు,లక్ష్మీపతి రావు,రాజేశ్వర్ రావు,ఎనుగంటి రవి,మండల నాయకులు బర్కాం మల్లేశం,ఎలిగేటి అనిల్ కుమార్, గోపి రాజారెడ్డి,మహిపాల్ రెడ్డి, నాగరాజు,రాకేష్ నాయక్, మహిళ సంఘాల సభ్యులు,గ్రామ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారుల కోసం మోగిన బడిగంట.. బీర్‌పూర్‌లో ప్రీ-ప్రైమరీ తరగతులు షురూ!

మండల విద్యాధికారి నాగభూషణం

బీర్‌పూర్, జూన్ 01 (ప్రజా జ్యోతి): బీర్ పూర్ మండలంలోని విద్యార్థులకు నాణ్యమైన ముందస్తు ప్రాథమిక విద్యను అందించడమే లక్ష్యంగా నాలుగు పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రారంభిస్తున్నట్లు మండల విద్యాధికారి సిరుప నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరం నుండి ఈ తరగతులు అందుబాటులోకి రానున్నాయి. తరగతులు ప్రారంభమయ్యే పాఠశాలలు:లి ఎంపీపీఎస్ తుంగూర్ ఎంపీపీఎస్ కోల్వాయ్ ఎంపీయూపీఎస్ కండ్లపల్లి ఎంపీ యూపీఎస్ మంగెలగ్రామస్తులకు విజ్ఞప్తి: ఈ నాలుగు గ్రామాల పరిధిలోని తల్లిదండ్రులు, ప్రజలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యాధికారి కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లలోనే ఉచితంగా ప్రీ-ప్రైమరీ విద్య అందుతుందని, అర్హులైన పిల్లలందరినీ ఈ పాఠశాలల్లో చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

